www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం, 21 నవంబర్ 2023 పేజీలు : 10

## ప్రశాంతంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలి

- వికారాబాద్ జిల్లా నాలుగు నియోజకవర్గాల కౌంటింగ్ పరిధిలో ఏర్పాటు
- కౌంటింగ్ సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమం
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణ రెడ్డి



వివరాలు 2లో

# ఇందిరమ్మ రాజ్యామా?.. తోకమట్టనా?



- సీఎం కేసీఆర్
- అటుకులు బుక్కి.. గంజినీళ్లు తాగి తెలంగాణ కోసం కొట్లాడినం
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు

2లో..

*ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్సేనని... బలవంతంగా తీసుకెళ్లి ఆంధ్రలో కలిపి ఇబ్బంది పెట్టారని కేసీఆర్ అన్నారు.* తెలంగాణ ఇవ్వకుండా టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ చీల్పే కుట్ర చేసిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మానకొండూరు లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు...కాంగ్రెస్ నేతలు ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటున్నారు. కాంగ్రెస్ తెచ్చేది ఇందిరమ్మ రాజ్యామా?.. తోకమట్టనా?. ఇందిరమ్మ రాజ్యంలో ఆకలిచావులు తప్ప.. ఇంకేమీ ఉండదన్నారు.ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2కే కిలో బియ్యం ఇచ్చారు. ఆనాడు తెలంగాణ సస్యశ్యామలంగా ఉండి ఉంటే రూ.2కు బియ్యం ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది.50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందో ఆలోచించాలి. బీఆర్ఎస్ ప్రజల కోసం పుట్టిన పార్టీ.

• కరీంనగర్, తిమ్మాపూర్ (అక్షరం న్యూస్)

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కటికచీకటే..

- కరెంట్ కష్టాలను తీర్చింది సిఎం కేసీఆర్
- రైతన్నాలకు కళ్లల్లో అనందం నింపుతుంది తెలంగాణ ప్రభుత్వం
- నా ఆడబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ కళాశాలను ప్రారంభింపజేశా
- ఆరు నెలలకు ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి
- ఎన్నికల్లో ఆదరించండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ అక్షరం న్యూస్:** కాంగ్రెస్ కు నమ్మి ఓటేస్తే కటిక చీకటే... కాంగ్రెస్ నమ్మితే మన బతుకులు బుగ్గిపాలు... 55 ఎళ్లు కాంగ్రెస్ అధికారం ఇస్తే మన జీవితాలను రోడ్డుపై పడేసీ మనకు కష్టాలు మిగిల్చింది. మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ ని ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలం కొత్తపల్లి,రామరావుపల్లి గ్రామాల్లో ప్రజా అంకిత ఆశీర్వాద యాత్ర లో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తో పాటు నాయకులు కౌశిక హరి కౌశిక లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్ళీ కరెంటు కష్టాలు వస్తాయని...నాడు కరెంటు కోతలుతో అల్లడిపోయునా రైతులు నెడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలనలో హాయుగా బతుకుతున్నరని... 24 గంటల కరెంటుతో దర్జాగా పంటలు పండిస్తున్నరన్నారు. కాంగ్రెస్ పాలనలో

మిగతా2 లో..

## అదనపు బ్యాలెట్ యూనిట్‌ల మొదటి దశ పరిశీలన పూర్తి...

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**ఈవిఎం గోదాంలో బ్యాలెట్ యూనిట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** జిల్లాకు వచ్చిన 624 అదనపు బ్యాలెట్ యూనిట్ ల మొదటి దశ పరిశీలన పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవి ఎం గోదాంలో ఈవిఎం యంత్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సోమవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో

మిగతా2 లో..

## హుస్నాబాద్‌లో గెలుపు ఎవరిది..?

- ఆసక్తిని రేపుతున్న ఎన్నికలు
- రసవత్తర పోటీ తప్పదంటున్న నిపుణులు
- గెలుపు కోసం చెమటోడుస్తున్న అభ్యర్థులు

**హనుమకొండ / భీమదేవరపల్లి / (అక్షరం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అభ్యర్థుల గెలుపు ఓటము లపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఏ ఇద్దరు కలిసినా ఎన్నికల అంశం పైనే చర్చించుకుంటున్నారు.



2లో..

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక-చీకటే...



రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే 24 గంటల కరెంటు పోయి మూడు గంటల కరెంటు వస్తుందని ప్రజలకు కాంగ్రెస్ కావాలా... లేదంటే 24 గంటలు కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ సిఎం కేసీఆర్ కావాలా ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఎర్పాటు చేయుంచానని అన్నారు. జిల్లా కెంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసిన సందర్భంలో సిఎం కేసీఆర్ ని ఒప్పించి మెప్పించి మెడికల్ కళాశాలను 500 కోట్ల తో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పెద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ద వహించాలని నా కుటుంబంలో జరిగిన విధంగా మరే కుటుంభంలో జరుగవద్దన్నారు. 6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచుకోవాలనీ మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు. రామగుండం లో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు.

తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపోందిచారని ప్రజా ఆమోదయోగ్యమైన మేనిఫెస్టోలో ప్రకటించిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజహిత మ్యానిఫెస్టో రూపొందించారని రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం, ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పన, తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అర్హులైన లబ్ధిదారులకు రూ. 400 రూపాయలకే సిలిండర్ ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరు మళ్లీ తమకు



మద్దతూగా నిలువాలనీ కారు గుర్తు కు ఓటు వేసిగెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మల్లెత్తుల శ్రీనివాస్, శేర్ల లక్ష్మిపతి, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, ఎంపీటీసీ సభ్యులు సంతపురి ప్రియంకా, గోపు అయిలయ్య యాదవ్, మండలాధ్యాక్షులు ఇంజపురి నవీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లం రాజయ్య, చింతకింది సత్యనారాయణ, కొప్పు రాజేషం, మధన్ మోహన్ రావు, తోట నారాయణ, శ్రీకాంత్, గాజుల ప్రసాద్, కుమార్, సాగర్, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలి



**వికారాబాద్, అక్టోబర్ 20, అక్షరం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ విధులు నిర్వహించే అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు వారి విధులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని వారికి పలు సూచనలు చేయడం జరిగింది. ఎన్నికలలో ముఖ్యమైన ఘట్టం కౌంటింగ్ అని ఎలాంటి పొరపాట్లు జరగకుండా కౌంటింగ్ వీధులు నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ కొరకు కేటాయించబడిన సిబ్బంది అందరూ పూర్తి అవగాహనతో పాటు సమయస్పూర్తి కలిగి ఉండాలని, కౌంటింగ్ లో భాగంగా ముందుగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించాలని అన్నారు. ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని, కౌంటింగ్ కేంద్రాన్ని పరిగి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను అక్కడే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపులో భాగంగా సిబ్బంది అందరికీ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. రాండమైజేషన్ తర్వాత కౌంటింగ్ సెంటర్లను కేటాయించడం జరుగుతుందని, కేటాయించిన కౌంటింగ్ సెంటర్ కు సిబ్బంది అందరూ సకాలంలో హాజరుకావాలని, దూర ప్రాంతాల నుండి వచ్చేవారు ఒకరోజు ముందుగానే చేరుకోవాలని సూచించారు. ప్రశాంతంగా ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పద్ధతి ప్రకారంగా విధులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి, డిపిఓ తరుణ్ కుమార్, భూగర్భ జల వనరుల శాఖ అధికారిని దీపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యామా?.. తోకమట్టనా ?

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థుల గుణగణాలతోపాటు వారి వెనుకున్న పార్టీల చరిత్ర కూడా చూడాలి. ఏ పార్టీ ఏం చేసిందో ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్ వస్తే.. మళ్లీ అవే ఆకలి చావులు, కరెంటు కష్టాలు, రైతుల ఆత్మహత్యలు ఉంటాయి. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ ను గెలిచిపించాలి అని కేసీఆర్ ప్రజలను అభ్యర్థించారు. ఇప్పటి వరకు మూడు సర్వేలు చేయించడం జరిగిందని, భారీ మెజారిటీతో మూడవ సారి కూడా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలువబోతున్నారని పేర్కొన్నారు. వేలాది సంఖ్యలో తరలివచ్చిన జనాన్ని చూసి రసమయి గెలుపు ఖాయమైందని అన్నారు. హుజురాబాద్ తరహాలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల సాయం అందిస్తామని అన్నారు. ఆటోలకు ఫిట్ నెస్ చార్జీలను పూర్తిగా రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.

## హుస్నాబాద్‌లో గెలుపు ఎవరిది..?

(మొదటి పేజీ తరువాయి)

ఈ సారి ఎన్నికల పోరు రసవత్తరంగా సాగనుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. హుస్నాబాద్ అసెంబ్లీ బరిలో పోటీలో ఉన్న అభ్యర్థుల గెలుపోటములపై జరుగుతున్న చర్చలు ఆసక్తి రేపుతున్నాయి. ఈ సారి హుస్నాబాద్ ను కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే అవకాశాలు ఉన్నాయి అని కొంత మంది అంటూ ఉంటే, అధికార పార్టీ అభ్యర్థి గెలిచే అవకాశాలు ఉన్నాయని మరి కొంత మంది అంటున్నారు.

### కీలకం కానున్న 10 రోజులు..

ఎన్నికలు నేపథ్యంలో ఈ 10 రోజులు అత్యంత కీలకమైనవి. ఇప్పటి వరకు పలానా పార్టీ అభ్యర్థి గెలిచే అవకాశం ఉంది, ఇతర పార్టీల అభ్యర్థులు మంచి పోటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తూ వచ్చారు. కానీ ఈ 10 రోజుల్లో జరిగే పరిణామాలు వేరుగా ఉంటాయి అని రాజకీయ నిపుణుల అంచనా! అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, మద్యం, డబ్బుల పంపిణీకి ప్రాధాన్యతను ఇవ్వనున్న నేపథ్యంలో అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రభావం ఉంటుంది అన్నది సత్యం.

### ఉత్కంఠ పోరు తప్పదు..

హుస్నాబాద్ నియోజకవర్గం లో ఇప్పటివరకు జరిగిన ఎన్నికలలో ఏదో ఒక పార్టీ పూర్తిస్థాయి మెజార్టీ సాధిస్తూ వచ్చింది. హుస్నాబాద్ నియోజవర్గం నుండి రెండు పర్యాయాలు అత్యధిక మెజారిటీతో అధికార పార్టీ అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్ గెలుపొందారు. కానీ ఈసారి జరిగే ఎన్నికలు ఉత్కంఠ భరితంగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. నియోజకవర్గంలో అభ్యర్థుల మెజారిటీ 5 వేల లోపే ఉండనుంది అని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా క్రికెట్ మ్యాచ్ లో అప్పుడప్పుడు జరిగే ఉత్కంఠ భరిత వాతావరణం ఈ ఎన్నికలలో జరిగే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## అదనపు బ్యాలెట్ యూనిట్‌ల మొదటి దశ పరిశీలన పూర్తి...

(మొదటి పేజీ తరువాయి)



కలిసి పరిశీలించారు. జిల్లాలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వినియోగించే బ్యాలెట్ యూనిట్ లను కలెక్టర్ పరిశీలించి, అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. లికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్‌లి మాట్లాడుతూ, జిల్లాలో 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2 బ్యాలెట్ యూనిట్లను వినియోగించడం జరుగుతుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అదనపు బ్యాలెట్ యూనిట్ వినియోగిస్తున్న నేపథ్యంలో జిల్లాకు 624 అదనపు బ్యాలెట్ యూనిట్ లు వచ్చాయని అన్నారు. జిల్లాకు కేటాయించిన అదనపు బ్యాలెట్ యూనిట్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, వివిధ రాజకీయ పార్టీలప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

## ఓటును సద్వినియోగం చేసుకోవాలి

- అవగాహన సదస్సులో అధికారులు



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), నవంబరు 20, అక్షరం న్యూస్:** ఓటు హక్కును అందరూ వినియోగించు కోవాలని అవగాహన సదస్సులో అధికారులు తహీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎం.పీ.డీ.వో. శశికళ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు, ఎస్సై మాధవి, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, పిలుపునిచ్చారు.సోమవారం రోజు మున్సిపల్ కమిషనర్ టి మల్లికార్జున్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ వీధుల నుంచి తెలంగాణ చౌరస్తా మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి ర్యాలీగా చేరుకుని మానవ హారం చే పట్టారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఓటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకుని ఓటు వేయాలని కోరారు. ఓటు హక్కు ద్వారానే రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే వారిని ఎన్నుకునే అవకాశం ఉందని,అందుకు అందరూ తమ ఓటును వినియోగించుకోవాలని, సూచించారు.మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు ఆశ వర్కర్లు, ఆర్పీలు తో పాటు మున్సిపల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం బహిరంగ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 20: స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వద సభకు మండలం నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సందర్బంగా జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారుజోడు రాంబాబు మాట్లాడుతూ. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ, సర్పంచ్ పోగల శివకు మార్, మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్, జిల్లా నాయ కులు వై కుమార్ గౌడ్,ఎండి భాష్ మియా, బిర్రు మధు, గూడ కిరణ్, మల్కా పురం లక్ష్మయ్య, ఏదునూరి గట్టేశం, యాదగిరి, గన్నోజు మధు, జోగు శ్రీకాంత్, జిట్టి వీరస్వామి, కావటి యాదగిరితదితరులు పాల్గొన్నారు.

# బొడ్డుపల్లి నర్సయ్య నేత్రాలు సజీవం

## ఇద్దరు అంధులకు వెలుగులు

**- దుఃఖంలో కూడా నేత్రాలను దానం చేసిన కుటుంబం**

**- మృతుడు వ్యవసాయ శాఖ మాజీ ఉద్యోగి**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 20 అక్షరం న్యూస్ :** లైన్స్ క్లబ్ పెద్దపెల్లి ఎలైట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రగతి నగర్ లో నివసించే బొడ్డుపల్లి నరసయ్య 72 వ్యవసాయ శాఖలో మాజీ ఉద్యోగి నిన్న ఆదివారం సాయంత్రం మరణించినా ఆయన నేత్రాలు మాత్రం సజీవంగా ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి నర్సయ్యను కోల్పోయిన దుఃఖంలో కూడా కుటుంబ సభ్యులు మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి లైన్స్ క్లబ్ పెద్దపెల్లి ఎలైట్ సభ్యుడు రీజన్ చైర్ పర్సన్ డాక్టర్ అశోక్ కుమార్ ను సంప్రదించగా వారు సదాశియ ఫౌండేషన్ వారికి తెలియజేయగా లైన్స్ క్లబ్ పెద్దపెల్లి ఎలైట్ సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లయన్ సీహెచ్ లింగమూర్తి లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సదాశయ ఫౌండేషన్ ఆధ్యక్షులు లయన్ సాన రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ టెక్నీషియన్ సతీష్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్కు తరలించారు ఈ సందర్భంగా నర్సయ్య అనారోగ్య సమస్యలతో మరణించగా నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులకు నేత్రదానం చేసినందుకు సర్టిఫికెట్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా నేత్రదాత నర్సయ్య కు నివాళులు అర్పించారు నేత్రదాత కుమారులు రమేష్ సమ్మయ్య కూతుర్లు పద్మ పెనుగొండ వసంత కట్కూరి సునీత లను రీజన్ చైర్ పర్సన్ డాక్టర్ అశోక్ కుమార్ లైన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి ఎలైట్ కోశాధికారి సయ్యద్ ఆతీఫ్ మిట్టపల్లి రవీందర్ సదాశయా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ప్రతినిధులు నూక రమేష్ కే.ఎస్.వాసు లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్ష కార్యదర్శి సానా రామకృష్ణ రెడ్డి శంకర్ తదితరులు అభినందించారు

# ఖని టిడిపి శ్రేణుల సంబరాలు...

**- జగన్ సర్కార్ ఎన్ని కుట్రలు చేసినా...**

**నిబద్ధతతో బాబు బెయిల్పై బయటకొచ్చాడు..**

**- స్వీట్లు పంచిపెట్టి హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు**



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 20/ అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ని 52 రోజులు అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచిన సంగతి రెండు తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ కూడా తెలిసిన విషయమే నారా చంద్రబాబు నాయుడు 15రోజులుగా బెయిలుపై వచ్చిన మాట ప్రజలకు కూడా తెలిసిన విషయం అదేవిధంగా సోమవారం రెగ్యులర్ బెయిల్ వచ్చింది. సోమవారం నుండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో ఆట మొదలైన రోజు కూడా ఈ రోజా అని రామగుండం తెలుగుదేశం పార్టీ హెచ్చరిస్తుంది. గతంలోనే నారా చంద్రబాబు నాయుడు ఒక మచ్చలేని చంద్రుడి లాగా నీతి నిజాయితీ తో ఒక సింహం లాగా బయటికి వస్తారని హెచ్చరించాము. అదే మాదిరిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం నాయకులు తెలుగుదేశం కార్యకర్తలు పూజలు ఫలించి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలందరూ కూడా ఆ దేవుని వెంకటేశ్వర స్వామి సాంబశివుడును రాములవారు ఆంజనేయస్వామిని దేవతలు అందరిని కూడా పూజించటం జరిగింది. కాబోవు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నీ చూడా లని తెలుగు ప్రజలందరూ కూడా అనుకుంటున్నా రు. రామగుండం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరుపున బాబు కి వచ్చినందున బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే నిమ్మకాయలు ఏడుకొండలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంటు టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు టిఎన్టియుసి కాలరిస్ లేబర్ యూనియన్ అండ్ ఆఫీస్ ఇన్చార్జి, బెక్కం వీరేందర్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు, సుందిళ్ళ స్వామి, చిట్యాల అశ్విని రాష్ట్ర మహిళ కార్యదర్శి, రామగిరి రాజేశ్వరి రామగుండం కార్పొరేషన్ కార్యదర్శి, బండారి స్రవంతి, కంది చందు టిఎన్టి యూ సి, టి కిరణ్ కుమార్ ఎస్ సి సెల్, కే రాజబాబు, కే పోషమల్లు, నానీ, బండారి రాజకుమార్, కిసరి రాజకుమార్, కే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు, యోగ్యత పత్రాల బహుకరణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ నవంబర్ 20:** స్థానిక నవ లిమిటెడ్ తన సంస్థాగత సంఘసేవా కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన మహిళా సాధికార కేంద్రంలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు మరియు డి.టి.పి మరియు ట్యాలీ, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల బహుకరణ నేడు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉపాధి శాఖాధికారిణి వి. విజేత, భద్రాద్రి కొత్తగూడెం, మరియు లెక్చరర్ కాకతీయ కోపరేటివ్ ట్రైనింగ్ కాలేజ్ వరంగల్,రాజయ్య అతిధులుగా విచ్చేసారు.పి.రాజయ్య మాట్లాడుతూ 70వ అఖిల భారత సహకార వారోత్సవాల యొక్క ప్రాముఖ్యతను, కార్యక్రమాల వివరాలను తెలియజేయటం జరిగింది. తాటి ఆకుల ఉత్పత్తులు, నవ లిమిటెడ్ కార్మిక సిబ్బందికి యూనిఫామ్స్ కుట్టడం ద్వారా వచ్చిన నగదును నవయుగ మహిళా త్రిఫ్ట్ సోసైటీ ద్వారా



మహిళలకు చెక్కులను పంపిణీ చేయటం జరిగింది. కార్యక్రమంలో డి.టి.పి కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థిని నిఖిత మాట్లాడుతూ ఉద్యోగంలో భాగంగా ఈ కోర్సు చేయటం అవసరం అయిందని కాని వేల రూపాయల ఫీజు కట్టి నేర్చుకోవటం గురించి ఆలోచిస్తున్నప్పుడు. నవ లిమిటెడ్ వారు ఈ కోర్సు ఉచితంగా అందిస్తున్నరని తెలిసి డి.టి.పి కోర్సులో చేరటం జరిగింది. ఈ కోర్సు పూర్తి చేసుకున్న అనంతరం తనకు ఉద్యోగంలో ప్రమోషన్ లభించిందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వి. విజేత మాట్లాడుతూ మహిళా సాధికార కేంద్రం మరియు ఒకేషనల్ ఇన్స్టిట్యూట్లలో ఇస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవడం ద్వారా యువతీ యువకులు శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలి, వారికి కావలసిన సహాయం అందించటానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటాము అని తెలిపారు.కార్యక్రమంలో చీఫ్ ఆడ్మినిస్ట్రేటర్ సి.యస్. ఆర్ డి. శ్యామ్ సుందర్, టి.అరుణ, అముద, వాసవిరాణి, అరుణ, దివ్య, యం.

## గడపగడపకు బీఎస్పీ అభ్యర్థి ఉష ప్రచారం..



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణం 8వ వార్డ్ లో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారులి గడప గడపకు ప్రచారం నిర్వహించి ఇంటింటికి బీఎస్పీ మ్యానిఫెస్టో లోని సంక్షేమ పథకాలను వివరిస్తూ మేనిఫెస్టో కరపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్ రాజం మహంతా కృష్ణ మరియు గంగుల సతీష్ ఆధ్వర్యంలో నేడు లింగంపల్లి కరుణాకర్ (అడ్వకేట్) బిజెపి రాష్ట్ర హిందూ పరిషత్ జిల్లా జనరల్ సెక్రెటరీ గారు నేడు బీఎస్పీలో చేరగా వారికి కండువా కప్పి దాసరి హనుమయ్య గారు పార్టీలోకి ఆహ్వానించారు.

## కొలిపాక శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

- పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా కృషి చేయాలని పిలుపు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 20 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలో సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య కొలిపాక శ్రీనివాస్ సమక్షంలో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన మత్స్యశాఖ డైరెక్టర్ లు మత్స్యశాఖ గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు సోదరులు కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు తెలుపుతూ పెద్దపల్లి జిల్లా మాత్స్యశాఖ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య కొలిపాక శ్రీనివాస్ సమక్షంలో ముదిరాజ్ సంఘం సోదరులు 250 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కొలిపాక శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు కోలిపాక నర్సయ్య పెద్దపల్లి మున్సిపల్ 18వార్డు కౌన్సిలర్ కొలిపాక చిరంజీవి కొలిపాక సంపత్ జిల్లా సంఖ్యలో ముదిరాజ్ సంఘ సభ్యులు గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముదిరాజ్ సంఘం సోదరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న బిఎస్పి నాయకులు

**- నూతన పెళ్లి దంపతుల ఓట్లు అభ్యర్థిస్తున్న బీఎస్పీ పార్టీ నాయకులు**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 20 అక్షరం న్యూస్:** మండలం లోని ఉషన్నపల్లి గ్రామంలో పెద్దపల్లి బి ఎస్ పి పార్టీ అభ్యర్థి దాసరి ఉషక్కకు ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న వార్డు సభ్యులు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ఈసారి మా ఓటు బీసీ బిడ్డ అయినటువంటి ఉష అక్కకే మా ఓటు వేస్తామని గ్రామంలోని మహిళలు యువకులు ముక్తకంఠంతో ఉన్నారు. వార్డు సభ్యులు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేసినప్పటికీ అధికారంలో ఉన్న కూడా ఎలాంటి అభివృద్ధి జరగలేదని బీసీ నాయకురాలు పెద్దపల్లి ముద్దుబిడ్డ ఉష అక్కకు ఓటు వేయాలని గ్రామ ప్రజలను ఓట్లు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దామ లావణ్య రమేష్, దామ శారద రవి, ముస్కు సౌజన్య మరియు బిఎస్పి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగుల గెలిస్తే డివిజన్, ఊరికో దొర వస్తాడు

- ఓటు అమ్ముకుంటే సొంత బిడ్డను అమ్ముకున్నట్లే
- దొర నీ బాంచన్ అనే రోజుల్లోస్తాయి, పేదల బతుకులు బాగుపడాలంటే చేతి గుర్తుకే ఓటెయ్యాలి.
- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్



**కరీంనగర్ జిల్లా బ్యూరో,20 నవంబర్ (అక్షరం న్యూస్):** తెలంగాణలో దొరల రాజ్యం పోతేనే సామాజిక న్యాయం జరుగుతుందని, కేసీఆర్ ను గెలిపిస్తే అతన్ని కలిసే అవకాశం లేదని కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అన్నారు కరీంనగర్ లో గంగుల కమలాకర్ ను గెలిపిస్తే, నియోజకవర్గంలో ఉన్న మండ లానికోక దొర, డివిజన్ ఒక దొర, గ్రామానికో దొర చెప్పు తేనే పనులు అవుతాయని ప్రజలు గమనించాలని పిలుపు నిచ్చారు రాజ్యాంగం ఇచ్చిన ప్రజాస్వామ్య హక్కు ఓటును సద్వినియోగం చేసుకుంటే కాంగ్రెస్ పాలన వస్తుందన్నారు కరీంనగర్ లో కాంగ్రెస్ గెలిస్తేనే బడుగు బలహీన వర్గాల, పేదల బతుకులు బాగుపడ తాయని కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గం పరిధిలోని నగునూర్,జూబ్లీ నగర్,ఎలబోతారం, ఫకీర్ పేట్ చామనపల్లి, దుబ్బపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు అయా గ్రామాలలో గల్లీ గల్లీలో తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్, చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ప్రతి వ్యక్తి తో మాట్లాడాడు అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలకు వివరించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖచ్చితంగా ఈ పథకాలు అమలు అవుతాయని పేర్కొంటూ గడపగడపకు ప్రచారం చేశారు చేతి గుర్తు కు ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయంటే, ఆశించినదొకటి అమలైంది మరొకటి అని అన్నారు బతుకులు మరింత దుర్భరం అయ్యాయని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పేరుకు పోయిందని అన్నారు. రాష్ట్రం సాధించాక కెసిఆర్ కుటుంబానికి నాలుగు ఉద్యోగాలు సంపాదించుకు న్నారని అన్నారు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదల్లారా అవినీతికి తావు లేకుండా మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎన్నికల సమయంలో తమ ఓటును పలు రాజకీయ పార్టీలు పలోభాలకు గురి చేస్తారు అని పేర్కొన్నారు ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామానికి వేలాది మంది ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు





**- పెద్దపల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ మహిపాల్ రెడ్డి**

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 20 అక్షరం న్యూస్:**పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లిలో వివిధ మద్యం దుకాణాలను తనిఖీ చేసి రికార్డులు సరిగా లేని చంద్ర వైన్స్ జి ఎస్ నెంబర్ 6 పై కేసు నమోదు చేసి 15 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది ఎక్సైజ్ సూపరింటెండెంట్.అనంతరం మాట్లాడుతూ ప్రతి మద్యం దుకాణం పని వేళలు పాటించాలని రికార్డ్స్ తప్పకుండా రాయాలని హెచ్చరించారు అలాగే ఖిలవనపర్తికి చెందిన కుమారస్వామిని మద్యం అక్రమంగా బైక్ పై రవాణా చేస్తుండగా ప్లాటినం బైక్ పట్టుకొని అతని వద్ద ఇంపారియల్ బ్లూ 20 బాటిల్స్ 180 ఎం.ఎల్ అలాగే ఆఫీసర్ ఛాయిస్ 35 బాటిల్స్ 90 ఎం.ఎల్ రవాణా చేస్తూ ఉండగా సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఎవరైనా ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘించి మద్యం అమ్మిన కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ మహిపాల్ రెడ్డి హెచ్చరించారుద.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ...




చేసిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

కరీంనగర్/చిగురు మామిడి/నవంబర్ 20 (అక్షరం న్యూస్) చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీచేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్థుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్నీ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలని, పాత ఎన్నికల నేరస్థులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియ కు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని, గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ట పరచి అనుమతి లేని సమావేశాలు, విందు కార్యక్రమాలు, అక్రమ పంపిణీలను గుర్తించి భాద్యులతో పాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలనీ, ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచికత్తు సొమ్ము మొత్తాన్ని జప్తు చేయాల్సి వస్తుందని మరియు జైలు శిక్షకూడా విధించబడుతుందని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ వారికి పూర్తిగా సహకరించాలని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే ప్రయత్నం చేసిన లేదా పాల్పడిన చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమావాళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ బి.రాజేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండే నా రాజకీయ ఆరంగేట్రం..





**- గతంలో ఏ పార్టీలో నాకు సభ్యత్వం లేదు**
**- నా ధైర్యం సింగాపురమే**
**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్**

**కరీంనగర్ / హుజురాబాద్ : అక్షరం న్యూస్:** తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, గతంలో తనకు ఏ పార్టీలో సభ్యత్వం లేదని, కాంగ్రెస్ పార్టీ నుండే తన రాజకీయ అరంగేట్రం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం తన సొంత గ్రామమైన సింగాపురం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగాపురం గ్రామస్తులే నా బలం, నా ధైర్యం అని అన్నారు. మా తాత రాజేశ్వరరావు తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగారని, నీచ రాజకీయాలు చేసే వ్యక్తిని కానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సరైన వసతులు లేవని, తనను గెలిపిస్తే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో డిజిటల్ లైబ్రరీలతోపాటు స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. మండలానికో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యానందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ఈ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్లు గడుస్తున్న హుజురాబాద్ కు చేయలేదని, కనీసం తన సొంత మండలమైన కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేని పరిస్థితిలో ఈటెల రాజేందర్ ఉన్నారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని బిజెపికి ఓటు వేస్తే టిఆర్ఎస్ కు వేసినట్టేనని, టిఆర్ఎస్ కు వేస్తే బిజెపికి వేసినట్లేనని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు.- నా కొడుకును మీకు అప్పగిస్తున్న

**మీరే గెలిపించుకు రావాలి: ప్రణవ్ తల్లి పద్మశ్రీ**

నా కొడుకును మీకు అప్పగిస్తున్న మీరే గెలిపించుకు తీసుకురావాలి అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ తల్లి పద్మశ్రీ భావోద్వేగంగా మాట్లాడారు. మాది రాజకీయ కుటుంబమని రాజకీయంలో రాళ్లు వేసేవారు, పూలు వేసేవారు ఉంటారని తెలుసునని, తన కుమారునికి చెప్పి పంపానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంద మంజుల - సమ్మిరెడ్డి, ఎంపిటిసి గుడిపాటి సరిత- జైపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కౌరు సుగుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్గం వేణు కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు మేడుదుల తిరుపతి, కార్యకర్తలు నీరటి రాజసింహ, నీరటి రవి, భాష వేణి రాజేష్ యాదవ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జనమా..ప్రభంజనమా....

**- గేరు మార్చిన కారు... పల్లె పల్లెనా ప్రచార జోరు...**
**- అడుగడునా పూలతో జననీరాజనాలు...**



**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 20/అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ తోనే ప్రజా సంక్షేమం అమలవుతుందని,కేసీఆర్ పాలనలో పండగల వ్యవసాయం ఉందని,బిఆర్ఎస్ తోనే గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని మానుకోట బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ అన్నారు.సోమవారం నాడు మండలంలోని ఉమ్మడి దన్నసరి,కేసముద్రం పట్టణం,అమీనాపురం గ్రామాలలో ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ ఇంటింటి ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొని మాట్లాడారు.. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు.తెలంగాణ రాకముందు గ్రామాలు ఎట్లుండే ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలన్నారు.ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు.రైతుబంధు ద్వారా రైతులకు భరోసాను కల్పిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు.రైతు ఏ కారణం చేతనైనా మృతి చెందితే రైతు బీమా కింద ఐదు లక్షలు అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల ద్వారా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ రైతులకు సంవత్సరానికి మూడు పంటలు పండే విధంగా చర్యలు చేపట్టారన్నారు. సీఎం కేసీఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు ఎకరాకు పదివేలు ఇస్తుండగా ఎన్నికల అనంతరం దాన్ని 16 వేలకు పెంచుతున్నట్లు తెలిపారు.అలాగే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం క్రింద రెండు లక్షలు,రూ.400 కే గ్యాస్ సిలిండర్,సౌభాగ్య లక్ష్మి పథకం కింద పేద మహిళలకు రూ.3 వేలు,దివ్యాంగులకు నెలకు రూ. 6 వేలు,తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం,కుటుంబానికి 5 లక్షల బీమా కల్పిస్తున్నట్లు వెల్లడించారు.74 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందని నిలదీశారు.మూడు గంటల కరెంటు చాలని 24 గంటల కరెంటు వద్దని అనడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి అక్రమంగా సంపాదించిన పైసలతో ఓటర్లను కొనుక్కోవాలని చూస్తున్నాడని అన్నారు.ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి మానుకోట బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్,జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాదారపు సత్యనారాయణరావు,నజీర్ అహ్మద్,కమటం శ్రీను, హరి నాయక్,వీరు నాయక్,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ రమణారావు సతీమణి



**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా నవంబర్ 20 అక్షరం న్యూస్ :** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఇంటింట తిరుగుతూ ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సతీమణి పావని గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయమని కోరిన విజయ రమణారావు సతీమణి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలందరికీ వివరిస్తూ ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలనిఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజనావేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్) ఎనగంటి రవి, లంక సదయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బంగారి రమేష్, రానవేన శ్రీనివాస్, క్రాంతి కుమార్, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎండి రహీమ్ ఖాన్,ఆశాడపు సురేష్, కల్వల శ్యామ్, గరిగంటి ఐలయ్య, కొండిల్లా ప్రశాంత్, బందెల శ్రీనివాస్, తాండ్ర గోవర్ధన్, విష్ణు పాల్గొన్నారు,

## అక్రమ మట్టి రవాణాకు అడ్డాగా మారిన భద్రాచలం

**- వేగంగా వెళ్లి డివైడర్ ని ఢీ కొట్టిన టిప్పర్**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /నవంబర్ 20/ అక్షరం న్యూస్ :** ఒకవైపు అసెంబ్లీ ఎన్నికల హడావుడి ఉన్నప్పటికీ, భద్రాచలం పట్టణం నాలుగు మూలల చెక్ పోస్టులు ఉన్నప్పటికీ అక్రమ మట్టి రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. భద్రాచలం పక్కన బూర్గంపాడు మండలంలోని సీతారామ ప్రాజెక్టు ప్రభుత్వ మట్టిని, ఎటపాక లోని అడవి ప్రాంతాల నుంచి మట్టిని భద్రాచలం పట్టణంలోనికి ప్రతిరోజు తరలిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అక్రమ మట్టి రవాణా దారులు మట్టి రవాణా తో పాటు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఈరోజు ఉదయం కూనవరం రోడ్డులోని సాయిబాబా గుడి మూలమలుపు వద్ద అక్రమ మట్టి తోలుతున్న టిప్పర్ వేగంగా వెళ్లి డివైడర్ ని ఢీ కొట్టింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక మట్టి రవాణాని అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈ నెల 22 తేది నుండి డిసెంబం07వరకు నంతగిరి దేవాలయం కార్తీక మాసం పెద్ద జాతర ఉత్సవాలు.

**- ఆలయ ఈఓ నరేందర్.**



**నవంబర్ 20/ అక్షరం న్యూస్ :** వికారాబాద్ జిల్లా కేంద్రానికి అతి చెరువులో ఉన్న, తెలంగాణ ఊటిగా పేరుగాంచినశ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం అనంతగిరి, వికారాబాద్ నందు కార్తీక మాసం పెద్ద జాతర ఉత్సవాలు తేది 22.11.2023 నుండి తేది 07.12.2023 వరకు జరుగుతాయని 27.11. 2023 సోమవారం రోజు పౌర్ణమిసందర్భంగా సాయంత్రం 6.30 లకుస్వామి వారి కల్యాణం, రాత్రి9.30స్వామి వారి రథోత్సవం, 28.11.2023 నుండి 30.11.2023 వరకు ప్రతి రోజు ఉదయం 11.00 లకు స్వామి వారి సేవలు ఉంటాయని.07.12.2023 ఉదయం 11.00 లకు చక్ర తీర్థం తో జాతర ఉత్సవాలు ముగుస్తాయని కావున కోరిన కోరికలు తీర్చే కొంగుమంగారమైన శ్రీ అనంతగిరి అనంతపద్మనాభ స్వామి జాతర ఉత్తవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ధర్మకర్త పద్మనాభం , ఆలయ ఈఓ నరేందర్ తెలిపారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయండి

- పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి




**హుజూరాబాద్/ కరీంనగర్/(అక్షరం న్యూస్):** ఈనెల 23న జమ్మికుంటలో నిర్వహించే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు సభను విజయవంతం చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి కోరారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ దే అధికారమని అన్నారు. జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి టీపీసీసీ నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చెల్లూరి రాహుల్. మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి అప్సర్ సీనియర్ నాయకులు మేకల తిరుపతి .చిట్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్ర



**వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:** పేదల బతుకులను కాంగ్రెస్ పార్టీ బజారు కిడ్చిందని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.మండలంలోని కప్పరావు పేట, శాకపూర్, వెంకటాపూర్ ,స్తంభంపెల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజా పాల్గొన్నారు. గ్రామాల్లోకి వచ్చిన మంత్రికి పెద్దయెత్తున మహిళలు ఘన స్వాగతం పలికారు.గ్రామాల్లోని ప్రజలను ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటేస్తే ఉన్న పథకాలను అటకెక్కిస్తారు తప్ప కొత్తగా ఏమి చేసేది ఉండదన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన బీఆర్ఎస్ రానున్న రోజుల్లో మరెన్నో పథకాలను తెస్తుందని, ఈ ఎన్నికల్లో మరో సారి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడప కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**వెల్గటూర్/జగిత్యాల/ అక్షరం న్యూస్:** మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలందర్ రెడ్డి మరియు సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గడపగడప ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ధర్మపురి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేసి, సమాజ శ్రేయస్సు కోరుకునేవారు పత్రికా ప్రతినిధులు

**- అలాంటి వారిపై ఎమ్మెల్సీ తాత మధు,భద్రాచలం బి ఆర్ ఎస్ నాయకులు అవమానకర వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**- భద్రాచల శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య....**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 20/ అక్షరం న్యూస్ :** సమాజంలో జరిగే మంచి చెడులను,రాజకీయ,ఆర్థిక విషయాలను ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా,సమాజ శ్రేయస్సు కోసం, వారి కలం,గళంతో నిత్యం వార్త కథనాల ద్వారా ప్రజలకు తెలియజేసే పత్రికా ప్రతినిధులను పై, ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాచల బి ఆర్ ఎస్ నాయకులు అధికార మదంతో అవమానకరంగా వారితో వ్యవహరించటాన్ని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాం. భద్రాచలం పత్రికా ప్రతినిధుల గురించి ఎమ్మెల్సీ తాతా మధుకి ఏమి తెలుసు. ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఉద్యమంలో, భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అనే నినాదంతో ఉద్యమం చేసి,ఆమరణ దిగిక్షలు సైతం చేసి, ఈరోజు భద్రాచల ప్రాంతం తెలంగాణలో ఉండటానికి కారణమైన నిజమైన పోరాటయదులు భద్రాచలం పత్రిక ప్రతినిధులు. ఆరోజు భద్రాచలం గురించి వారు పోరాడుతూ, భద్రాచల ప్రజలలో చైతన్యం తెచ్చి, ఉద్యమ జ్వాలను రగల్చకపోతే, ఈరోజు పోలవరం ముంపులో భద్రాచలం జల సమాధి అయ్యుండేది, భద్రాద్రి గడ్డకే ఊపిరి పోసిన పత్రికా ప్రతినిధులను అవమానించడం, భద్రాచలం నియోజకవర్గ ప్రజలను అవమానించినట్టే. భద్రాచలం ప్రాంతానికి మంచి చేయడానికి నిత్యం శ్రమించే పత్రిక ప్రతినిధులను అవమానించటానికి ఎమ్మెల్సీ తాత మధుకి ఏ అధికారం ఉంది...ఖమ్మం వాసికి భద్రాచలం పత్రిక ప్రతినిధులపై పెత్తనం ఏంటి,తెలంగాణ ఉద్యమ సమయంలో అసలు భారతదేశంలో ఉన్నాడా.పత్రిక ప్రతినిధులు భద్రాచలం ప్రాంతం కోసం చేసిన పోరాటాలు, అమరన దీక్షల గురించి తెలుసుకోకుండా,వారిని అవమానిస్తూ ఉంటే భద్రాచల శాసనసభ్యునిగా, భద్రాచలం ప్రాంత వాసిగాచూస్తూ ఊరుకోం. ఎమ్మెల్సీ తాత మధుకి ఇక్కడ వారి గురించి తెలియకపోయి ఉండొచ్చు, ఇక్కడి బి ఆర్ ఎస్ నాయకులు ఆయనకు తెలియజేయకుండా ఆయనకు వత్తాసు పలకటం చాలా బాధాకరం. ఇకనైనా పత్రికా ప్రతినిధులపై మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని, బేశరత్తుగా పత్రికా ప్రతినిధులకు క్షమాపణ కోరాలని ప్రకటన ద్వారా ఈ ప్రకటన ద్వారా ఆయన అన్నారు.

## భద్రాచలం పాత్రికేయులను అవమానించడం దుర్మార్గమైన చర్య

**- పాత్రికేయులపై ఎమ్మెల్సీ వైఖరినీ ప్రతి ఒక్కరు ఖండించాలి**

**- సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 20 /అక్షరం న్యూస్ :** సమాజంలో జరిగే మంచి చెడులను ప్రజలకు చేరవేర్చడంతో పాటు ప్రజలకి ప్రభుత్వాలకి మధ్యలో వారధిగా పనిచేస్తున్నటువంటి పాత్రికేయులను టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ తాత మధు అవమానించడం దుర్మార్గమైన చర్య అని ఎమ్మెల్సీ వైఖరిని సిపిఐఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. పాత్రికేయులపై ఎమ్మెల్సీ తాత మధు చూపిస్తున్న వైఖరి బిఆర్ఎస్ పార్టీ అహంకారపూరిత విధానాలకు ప్రత్యక్ష నిదర్శనంఅని అన్నారు. టిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్సీ తాత మధు వైఖరికి నిరసనగా పాత్రికేయులు చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎం పార్టీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని వారి పక్షాన ఎంతటి పోరాటైనకైనా సిపిఐఎం కలిసి వస్తుందని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్సీ తాత ముదుతోపాటు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పత్రికా ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు మలపాటి రేణుక సున్నం గంగా బి రమేష్ లు ఉన్నారు.

## అధికార పార్టీ అహంకారానికి వ్యతిరేకంగా గలమెత్తిన “కలం”

**- ఎమ్మెల్సీ తాత మధు వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం బహిష్కరణ**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / నవంబర్ 20 /అక్షరం న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జిగా వచ్చినటువంటి ఎమ్మెల్సీ తాతా మధు అహంకార పూరిత పోకడలకు నిరసనగా భద్రాచలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయులు ఒక తాటిపైకి వచ్చి తాతా మధుకి వ్యతిరేకంగా నిరసనగలం విప్పారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుండి భద్రాచలం మీడియాపై తాతా మధు వ్యవహరిస్తున్న తీరుని నిరసిస్తూ నేటి నుండి అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని బహిష్కరిస్తున్నట్టు జర్నలిస్టుల జేఏసీ నిర్ణయం తీసుకున్నారు. భద్రాచలం విలేకరుల పట్ల తాత మధు అనేక సందర్భాలలో చునకన చేసి అవహేళనగా మాట్లాడడమే కాక కేటీఆర్ పర్యటన సైతం ఖమ్మం నుండి పాత్రికేయులను పిలిచి రాస మర్యాదలు చేసి భద్రాచలం విలేకరులకు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా అహంకార వైఖరితో వ్యవహరించడంతో భద్రాచలం పట్టణంలోని విలేకరులందరూ తాతా మధు పై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలో ఉన్న ప్రెస్ క్లబ్బులందరూ ఒకటై జేఏసీకి ఏర్పడి నేటి నుండి అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని బహిష్కరించడమే కాక ఆ పార్టీ సోషల్ మీడియా ద్వారా నిర్వహిస్తున్న గ్రూపుల నుండి కూడా పాత్రికేయులు బయటికి వచ్చేయాలని తీర్మానం చేశారు. ఇప్పటికే అన్ని రంగాలలో ఎన్నికల ప్రచారంలో వెనుక పడుతున్న తెల్ల వెంకటరావుకి విలేకరులు తీసుకున్న నిర్ణయంతో మరింత నష్టం కలిగే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి. పార్టీలో అంతర్గత గ్రూపుల గొడవలకు తోడు ఇన్చార్జి తాత మధుయహరిశెలుతో నేడు పాత్రికేయులు కూడా తెల్లం వెంకట్రావు పై తిరుగుబాటు బహుట వ్యతిరేకంతో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెల్లం వెంకటరావుకి గోర పరాభవం తప్పదని తెలుస్తుంది. ఏది ఏమైనాప్పటికీ



పాత్రికేయులు తమ వ్యక్తిగత ఎజెండాలను పక్కనపెట్టి ఆత్మగౌరవం కోసం ఒక తాటిపైకి వచ్చి అధికార విఆర్ఎస్ పార్టీ అహంకారానికి వ్యతిరేకంగా గళం ఇప్పటం ఒక శుభ పరిణామంగా కనిపిస్తుందిద.

# ఎందుకివ్వాలి మీకు ఒక్క ఛాన్స్ ?

**- బిఆర్ఎస్‌ను నిలదీసిన కాంగ్రెస్,టిడిపి, సీపీఐ నాయకులు...**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 20 /అక్షరం న్యూస్ :**భద్రాచలం ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలంలోని వెంకటేశ్వర కాలనీ, సీతారాం నగర్ కాలనీలో కాంగ్రెస్,టిడిపి, సీపీఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గుర్తు హస్తం గుర్తుకు ఓటేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిడిపి అజీమ్, కుంచాల రాజారాం,తుమ్మల వెంకటేశ్వర్లు ప్రజలతో మాట్లాడుతూ.... రెండుసార్లు తెలంగాణ ప్రజలు అధికారం చేతిలో పెడితే, భద్రాచలం నియోజకవర్గ ప్రజలను భద్రాచలం ప్రాంతాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకుండా,ఈ ప్రాంత ప్రజలు నమ్మకాన్ని సమస్యలను గాలికి వదిలేసి, భద్రాచలం బిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అనుభవిస్తూ బీసీబంద్ అని, దళిత బంద్ అని, మైనార్టీ బంద్ అని ప్రజలను పిచ్చివాళ్లను చేసి, ప్రజలు కాళ్లు అరిగేదాకా అధికారులు చుట్టూ కార్యాలయాలు చుట్టూ తిప్పి మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ.భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కమిటీ వెయ్యలేదు, ఆలయాన్ని అభివృద్ధికి ఇస్తానన్న 100 కోట్లు ఇవ్వలేదు,భద్రాచలంలో ఉన్నటువంటి ఐటిడిఏ పాలకమండలి సమావేశాలు ^వహించకుండా గిరిజనులకు తీవ్ర న్యాయం చేశారుభద్రాచల ప్రాంతాని గ్రామపంచాయతీనా, మున్సిపాలిటీనా అనే విషయాన్ని తేల్చకుండా నిమ్మకు నీరు పట్టిన విధంగా వ్యవహరిస్తూ భద్రాచల అభివృద్ధిని కుంటూపడేలాగా చేశారు.కరకట్ట స్లోయిస్ లీకేజ్ తో బ్యాక్ వాటర్, రామాలయ పరిసర ప్రాంతాల్లోకి వచ్చి, అక్కడి వ్యాపారస్తులు, నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్న, మోటార్లతోని ఆ నీటిని గోదావరిలోకి డంపింగ్ చేయటానికి కూడా చర్యలు చేపట్టడం లేదు.....కనీసం వరద సహాయక చర్యలు పాల్గొన్న గజ ఈతగాళ్లకు జీతాలు ఇవ్వకుండా,వరద బాధితులకు అన్నం పెట్టిన వంట మాస్టర్లకు, కిరాణా షాపులకు వాళ్లకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా జాప్యం చేస్తు వారిని ఇబ్బందులకు గురి చేశారు వరద బాధితులకు ఇస్తానన్న 10,000 సాయం వరద బాధితులు అందరికీ పూర్తిస్థాయిలో ఇవ్వటంలో వైఫల్యం చెందారు.పదేళ్లలో కొత్త రేషన్ కార్డులుఇవ్వలేదు,కొత్తపెన్షన్లు వ్వలేదు,నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు,ఏమి ఈ పదేళ్ల కాలంలో చేయకుండా.ఈరోజు ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని ఎలా అడుగుతా ఉన్నారు. ఒక్కసారి ఆలోచించండి ప్రజలారా బిఆర్ఎస్ ని మళ్ళీ గెలిపిస్తే మళ్లీ మరో 10 ఏళ్లు వెనక్కి వెళ్ళటం ఖాయం అని నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో.. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోగల శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ భూక్య శ్వేత, బొంత రమణ,టిడిపి నాయకులు తాళ్లూరు చిట్టిబాబు, రామకృష్ణ,ముంతాజ్, తుమ్మల రాణి, ఉయీక చుక్కమ్మ కాంగ్రెస్,టిడిపి, సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే.. కెసిఆర్‌కి మద్దతుగా నిలవాలి..





**- గొప్ప పథకాలతో ఎంతగానో అభివృద్ధి.**
**- కార్మిక అన్నల సంక్షేమానికి విశేషంగా కృషి.**
**- పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా తెలంగాణ ప్రాంతం.**
**- భవిష్యత్తు తరాల బాగు కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక ప్రణాళిక.**
**- రామగుండం యువత ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమల స్థాపనకు కృషి.**
**- రామగుండం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**

గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 19/ అక్షరం న్యూస్‌బీరాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా.. రాష్ట్ర ప్రజల సంక్షేమంగా వృద్ధిలోకి రావాలన్నా.. రాష్ట్ర ప్రజలు ఏకతాటిపై వచ్చి బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి.. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రామగుండం శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్జీవన్ పరిధిలోని జీడికే1 సిహెచ్పి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ మాత్రం తెలంగాణ ప్రజలను చీకటిలోకి నెట్టివేసిందని విమర్శించారు. సీఎం కేసీఆర్ కేవలం 10 ఏళ్ల కాలంలోనే రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం మూడు గంటలు వ్యవసాయానికి సరఫరా చేస్తామని చెప్పకనే చెబుతూ వారి మోసపూరిత కుట్రలను రైతులు గమనించాలని పిలుపునిచ్చారు. కానీ ముఖ్యమంత్రి కెసిఆర్ 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తూ రైతుల జీవితాల్లో సంతోష్ వెలుగులో నింపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు కూడా ప్రజల సంక్షేమం కోసం, అదేవిధంగా సింగరేణిలో మహిళా కార్మికుల కోసం ఆలోచన చేయలేదని చందర్ ఆరోపించారు. టీబీజీకేఎస్ అధ్యక్షురాలు కవిత సహకారంతో సింగరేణి సంస్థల మహిళలకు పనిచేసే అవకాశం దక్కిందని ఆయన అన్నారు. కార్మికులకు వడ్డీ లేకుండా రూ.10లక్షల రుణమును అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతాంగ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి.. పచ్చని పంట పొలాలతో రాష్ట్రమంతా సస్యశ్యామలంగా మారిందని ఆయన అన్నారు. చంద్రబాబు వైయస్సార్ నిర్లక్ష్యంతోనే సింగరేణి కార్మికులు అనేక హక్కులు కోల్పోయారని.. కానీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో కోల్పోయిన హక్కులతో పాటు మరికొన్ని డిమాండ్లు సంక్షేమ పథకాలు సాధ్యమైందని అన్నారు. భవిష్యత్ తరాల బాగు కోసం కేసీఆర్ కి మరల ముఖ్యమంత్రిగా పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం కేసీఆర్ తోనే రాష్ట్రం బంగారు తెలంగాణ అవుతుందని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో గెలిచిన నేను.. మీ ఆరోగ్యం కోసం రూ. 500 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశానని ఆయన అన్నారు. ఉచితంగా కార్పొరేట్ వైద్యంతోపాటు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కళాశాలలో కార్మికుల పిల్లలకు ఎంబిబిఎస్ కు గాను 5 శాతం కోటాను కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్మికులకు అనారోగ్య సమస్యలు ఏర్పడితే ప్రత్యేక వార్డును సైతం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. అంతేకాకుండా సబ్ రిజిస్టర్, సీనియర్ సివిల్ కోర్టు సముదాయం ఏర్పాటు చేశానని ఆయన అన్నారు. అంతేకాకుండా స్థానిక యువత ఉపాధి కోసం పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చే రూ. 30 కోట్లతో ఐటీ పార్క్ ఫౌండేషన్ తో పాటు, 102 ఎకరాల్లో ఇండస్ట్రీ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. మౌలిక సౌకర్యాలు కలిగిన రామగుండం నియోజకవర్గంను రాబోయే కాలంలో ఇండస్ట్రియల్ కారిడార్ గా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. రామగుండం ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని.. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపిస్తే.. రామగుండమును రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు దీటుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మనకోసం మన సంక్షేమం కోసం పరితపించే సీఎం కేసీఆర్ కి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ విడుదల చేసిన మేనిఫెస్టోను కార్మికుల వివరిస్తూ.. ఓట్లను అభ్యర్థించారు.కార్మిక సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్మికులు ఏకతాటిపైకి వచ్చి బిఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలిపించి.. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, గంద్ర దామోదర్ రావు, జావిద్ పాషా, కనకం శ్యామ్సన్, దాసరి శ్రీనివాస్, మధుగిరి మల్లేష్, వడ్డీపల్లి శంకర్, మండ రమేష్ గౌడ్, మల్లారెడ్డి, పుట్ట రమేష్, సాధన కుమార్, సుభాష్, సదానందం, నరసయ్య, తిరుపతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యం వస్తేనే మన బతుకులు మారుతాయి

**- బీఎస్పీ రూరల్ ఇంచార్జ్ బచ్చలకూర బాలరాజు...**



**ఖమ్మం జిల్లా/ ఖమ్మంరూరల్/ నవంబర్ 20/ అక్షరం న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారంఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామంలో ఇంటింటికి బొట్టు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం రూరల్ మండలం ఇంచార్జ్ బచ్చలకూర బాలరాజు విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూటికి 85% ఉన్నటువంటి బహుజనలంతా ఏకమై మన బహుజన బిడ్డ పాలేరు బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వర యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బహుజనులకు రాజ్యం వస్తేనే మన బతుకులు మారుతాయని అన్నారు. అగ్రవర్ణాల పార్టీలు ఇచ్చే తాయిలాలు మద్యం డబ్బుకు లొంగవద్దని పాలేరులో అగ్రవర్ణాలు పెత్తందారులు రాజ్యం ఏలుతున్నారని వారి మనుగుడకు వారి పార్టీలకు శర్మ గీతం పాడాలి అని పేర్కొన్నారు. ఇకపై పాలేరు గడ్డ బహుజనుల అడ్డగా అల్లిక వెంకటేశ్వరరావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో అత్యధికంగా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## వికారాబాద్ మల్లికార్జున మందిరంలో మొదలైన కార్తీక మాస శోభ

- ప్రత్యేక పూజలు అందుకుంటున్న మల్లికార్జునుడు
- కార్తిక దీపాలు వెలిగించిన మహిళా భక్తులు.
- కార్తీక మాసం ఎంతో పవిత్రమైన మాసం.
- కార్తీకదీపారాధనతో తెలిసితెలిక చేసిన పాపాలు హరిస్తాయి.



**వికారాబాద్, అక్టోబర్ 20, (అక్షరం న్యూస్ ):** కార్తీక మాసం వచ్చిందంటే చాలు నెలరోజుల పాటు మహిళలు కార్తీక మాస వ్రతాలు పాటిస్తారు మందిరాలలో తులసి కోట వద్ద కార్తిక దీపాలు వెలిగించి భక్తి పార వర్షంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈరోజు కార్తీక మొదటి సోమవారం సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న మల్లికార్జున దేవాలయంలో మహిళలు పెద్ద ఎత్తున కార్తీకమాస దీపాలంకరణ చేశారు. కార్తీక మాస సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి మహిళలు వాయినాలు ఇచ్చుకున్నారు. కార్తిక మాసం చాలా పవిత్రమైనదని కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి శివరాత్రి తో సమానమైన పుణ్య దినమని ఈ పర్వదినాన్ని త్రిపుర పూర్ణిమ అంటారు ఆశ్వయుజ అమావాస్య అంటే దీపావళి వెళ్ళిన మర్నాడు కార్తీక మాసం ప్రారంభమవుతుంది ఇక ఆ రోజు నుండి కార్తీకమాసం ముగిసే వరకు ప్రతిరోజు సాయం వేళా దీపాలు వెలిగిస్తారు ముఖ్యంగా కార్తిక సోమవారాలు కార్తీక పౌర్ణమి పర్వదినాల్లో విశేష పూజలు నిర్వహిస్తారు. ఈనెల అంతా కార్తీకం మహాపురాణాన్ని పారాయణం చేస్తే అన్ని శుభాలు చేకూరి మహా శివుని అనుగ్రహం లభిస్తుందని నమ్మకం. అందులో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మల్లికార్జున మందిరంలో కార్తీక మాస సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపారాధన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా గర్భగుడిలో మహాశివుడు విశేష పూజలు అందుకున్నాడు కార్తీక పౌర్ణమి అటు శివునికి ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజని ఈరోజు దీపం వెలిగిస్తే మనం తెలిసి తెలియక చేసే పాపాలన్ని హరించుక పోతాయని మహిళా భక్తులు తెలిపారు.

# యువత,విద్యార్థులను మోసం చేసిన బిఆర్ఎస్...

**- ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ని గెలిపించాలని విజ్ఞప్తి...**

**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 20/అక్షరం న్యూస్:** యువత,విద్యార్థులను బిఆర్ఎస్ మోసం చేసిందని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ నేతి బీరకాయలో నేతి ఎంత ఉంటుందో బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో అంతే ఉంటుందని అన్నారు.ఇప్పటివరకు అధికారంలో కొనసాగుతున్న బిజెపి,బిఆర్ఎస్ గ్యాస్ ధరలు తగ్గించాలని ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు.మరోసారి అధికారంలోకి వస్తే గ్యాస్ ధరలను తగ్గిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. తొమ్మిది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వకపోగా,పాత రేషన్ కార్డులో చేర్పులను కూడా చేయలేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఏడాదికి లక్ష ఉద్యోగాలు,కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఊసే లేదన్నారు.రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ను ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ,యువతకు ఉపాధి అవకాశాలు



దొరుకుతాయని ఆశపడితే,కేంద్ర ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని చిలక పలుకులు పలికిన కెసిఆర్ ప్రభుత్వం ఇప్పటివరకు పరిశ్రమ ఏర్పాటు చేయకుండా నిరుద్యోగ యువతకు మొండి చేయి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కెసిఆర్ ప్రభుత్వం ప్రజా సంపదను లూటి చేసి వేల కోట్ల రూపాయలను దోచుకుందని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు.ఏ లక్ష్యం కొరకు అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందో ఆ లక్ష్యం దిశగా పాలన కొనసాగలేదని ఆరోపించారు.ప్రధానంగా కేసముద్రం మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నటువంటి మండల కేంద్రం,కేసముద్రం మండలంలో అనేక సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని,ప్రధాన రహదారులన్నీ గుంతలమయంగా మారాయని,లక్ష రూపాయలు మెచ్చించి నిర్మించిన బస్టాండ్ నిరుపయోగ మారిందని,30 పడకల ఆసుపత్రి నిర్మాణం జరగలేదని,అండర్ బ్రిడ్జి పునర్నిర్మాణం,అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు పై అదిగో వస్తుంది ఇదిగో వస్తుంది అనడం తప్ప ఒక్క అడుగు ముందుకు వేయలేదని విమర్శించారు.కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుపై హామీ తప్ప ఆచరణ లేదన్నారు. మాటల గారడితో,మాయమాటలతో మరోసారి మనల్ని మోసం చేయడానికి కుట్ర పన్నుతున్నాడని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం, మనం ఏ లక్ష్యం కోసమైతే తెలంగాణ రాష్ట్రం కావాలని కోరుకున్నామో ఆ లక్ష్యం సాధించే దిశగా సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# దేశానికి కేరళ మోడల్ ప్రజా పరిపాలన కావాలి..



**- ఆ నలుగురు తెలంగాణను పాలిస్తున్నారు**
**- భద్రాచలం కు తీవ్ర అన్యాయం చేసింది బిజెపి, బిఆర్ఎస్,కాంగ్రెస్ లే**
**- ఐదు గ్రామపంచాయతీ తెస్తాం అనే దమ్ము టిఆర్ఎస్ కు లేదా అసమర్థులు, అవకాశవాదులను ఓడించండి సిపిఎం ను గెలిపించండి**
**- భద్రాచలం అభివృద్ధి కావాలంటే పోరాడేవారు కావాలి..**
**- సిపిఎం గెలిస్తే భద్రాచలం ఔన్నత్యాన్ని కాపాడుతాం**
**- సిపిఎం గెలిచే మొదటి సీటు భద్రాచలం...**
**- పత్రికా సమావేశంలో సిపిఎం పోలిట్ బ్యూరో, మాజీ రాజ్యసభ సభ్యులు విజయ రాఘవన్, కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ ల ఉద్ఘాటన..**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 20/ అక్షరం న్యూస్ : విద్య, వైద్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా పరిపాలన అందిస్తున్న కేరళ మోడల్ దేశానికి ఆదర్శమని, దేశానికి కేరళ మోడల్ పాలన కావాలని, నేడు సమాజంలో రాజకీయ విలువలు నశిస్తున్నాయని, విలువలతో కూడిన రాజకీయాలు కావాలని, అసమర్థులు అవకాశవాదులను ఓడించి భద్రాచలం నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు కేరళ లెఫ్ట్ గవర్నమెంట్ ఛైర్మన్ కామ్రేడ్ విజయ్ రాఘవన్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ లు ప్రజలను కొరారు.

ఆ నలుగురు (కెసిఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు) తెలంగాణను పాలిస్తున్నారని విమర్శించారు. భద్రాచలం కు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ కి ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. ఐదు గ్రామపంచాయతీలు తెచ్చే దమ్ము బి ఆర్ ఎస్ కు లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలం కు ఎందుకు రావటం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేటీఆర్ భద్రాచలం పర్యటన అహంభావపూరితంగా ఉందని, భద్రాచలం ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావన కూడా చేయకపోవడం దారుణమని అన్నారు. పోలవరం ముంపు, 5 పంచాయితీలు సమస్య ప్రస్తావనే లేదని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ ను ప్రజలు తిరస్కరిస్తారు అని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఏం చేశాడని? ఏ కోలమానంతో ఓట్లు అడుగుతారు అన్నారు. పోడుభూమి, ఉపాధి, తునికాకు బోనస్ పై వీరయ్య ఏనాడైనా మాట్లాడాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ ఇద్దరు అభ్యర్థులు స్పాన్సర్ క్యాండిడేట్లేనని అన్నారు. భద్రాచలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.అత్యంత సౌకర్యవం తమైన, ప్రశాంతమైన ప్రాంతం భద్రాచలం అని అందుకు సిపిఎం అనేక త్యాగాలు చేసిందని అన్నారు. భద్రాచలం అభివృద్ధి కావాలంటే పోరాడేవారు కావాలని, కామ్రేడ్ కారం పుల్లయ్య గెలిస్తే భద్రాచలం ఔన్నత్యాన్ని కాపాడతామని, ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతామని, గిరిజనేతర ప్రజల హక్కులను కాపాడతామని అన్నారు. సిపిఎం గిరిజన, గిరిజనేతర ప్రజల ఐక్యతను ముందుకు తీసుకుపోతుందని అన్నారు. రాష్ట్రంలో సిపిఎం గెలిచే మొదటి సీటు భద్రాచలం మని అన్నారు.

**నియోజకవర్గంలో సిపిఎం కేంద్ర నాయకుల పర్యటన.: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**

సిపిఎం భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి కారం పుల్లయ్య విజయం కోరుతూ నవంబర్ 25 న త్రిపుర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ వాజేడు మండలం, భద్రాచలం పట్టణం లలో పర్యటించనున్నారని, నవంబర్ 27 న సిపిఎం సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యురాలు కామ్రేడ్ బృందా కారత్, సి పి ఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ లు చర్ల దుమ్ముగూడెం మండలాలలో జరిగే ప్రచార సభలో పాల్గొంటారనిసిపిఎం భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, సున్నం గంగా,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పి. సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు..

## పొంగులేటి ఆధ్వర్యంలో యువ నాయకుడు చేరిక..



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 20/ అక్షరం న్యూస్ :** ఎన్నికల సమీపిస్తున్న కొద్ది భద్రాచలం నియోజకవర్గం లో రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అధికార పార్టీ ప్రజలను రకరకాలుగా మభ్యపెడుతూ వివిధ పార్టీల నుంచి తమ పార్టీలోకి చేరికలు జరిపించుకుంటూ వచ్చింది కానీ ఎన్నికల సమీపించేసరికి పరిస్థితి తారు మారు అవుతున్నాయి. ఒక్కసారిగా అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సైతం అధికార పార్టీ నుంచి మరియు వివిధ రాజకీయ పార్టీల నుంచి మాత్రమే కాకుండా ఇప్పటివరకు రాజకీయాల్లో పరిచయం లేని కొత్త వారు, యువకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరయ్య గెలుపు కోసం శ్రమించడానికి సిద్ధపడుతున్నారు. ఈరోజు భద్రాచలం పట్టణానికి చెందిన సుమారు వందమందికి పైగా యువకులు పోధెం వీరయ్య నేతృత్వంలో భద్రాచలం నుంచి ఖమ్మం వరకు వెళ్లి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ప్రస్తుతం రాజకీయాల్లో కీలకపాత్ర పోషించేది యువకులే ప్రస్తుతం ఒక్కసారిగా పట్టణంలోని వంద మందికి పైగా యువకులు ఒకేసారి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం సంతరించుకుంది పట్టణానికి చెందినటువంటి వినోద్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన యువజన నాయకులు షారుఖ్ , రాకీ తదితరులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అయినటువంటి మధుచంద్ర ఆధ్వర్యంలో పోదాం వీరయ్యని గెలిపించుకుంటామని వీరంతా ప్రకటించారు.

## గులాబీగూటికి చిగురుమామిడి బిజెపి మండలాధ్యక్షుడు దుడ్డేల లక్ష్మీనారాయణ

**- ఔర్ ఏక్ దక్కా.. సతీషన్న గెలుపు పక్కా**



**కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్ 20(అక్షరం న్యూస్):**

హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ సమక్షంలో చిగురుమామిడి మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మీనారాయణ 150 మంది తన అనుచరులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు, లక్ష్మీనారాయణకు ఆయన అనుచరులకు సతీష్ కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ రెండు పర్యాయాలు నియోజకవర్గాన్ని గణనీయంగా అభివృద్ధి చేశారని, గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశారని, మూడవసారి ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయనకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని అలాగే ప్రజలందరూ ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటెయ్యాలని వెల్లడించారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పార్టీ అని ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని అందరము కలిసికట్టుగా ప్రతిపక్ష పార్టీ నాయకుల కుట్రలను, కుతంత్రాలను చేధించి హుస్నాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగర వెయ్యాలని అన్నారు.